నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 315 | పేజీలు: 4 | వెల: 4/- | ఆదివారం ● 26, మే 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి



సంగీత కళల ప్రోత్సాహానికే దేవీ సంగీత్ ఘర్ కృషి

రాజ్‌కోట్ గేమ్‌జోన్‌లో భారీ అగ్నిప్రమాదం

బాలుడు సహా 16మంది దుర్మరణం

కొనసాగుతున్న సహాయక చర్యలు - మృతుల సంఖ్య పెరిగే అవకాశం

రాజ్‌కోట్,మే25 (నమస్తే ఉదయం):
గుజరాత్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రాజ్‌కోట్‌లోని టీఆర్పీ గేమ్ జోన్‌లో శనివారం ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. క్షణాల్లో మంటలు వ్యాపించడంతో చిన్నపిల్లలతోపాటు చాలా మంది వ్యక్తులు చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. ఓ బాలుడు సహా 16మంది చనిపోయినట్లు ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటినా సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. నాలుగు ఫైరింజన్లతో మంటలను అదుపుచేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మంటల్లో చిక్కుకున్నవారిని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఈ ప్రమాదంలో దాదాపు 22మంది సజీవదహనమయ్యారని.. పలువురు తీవ్రంగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు, ఓ మహిళ కూడా ఉన్నట్లు చెప్పారు. క్షతగాత్రులకు తక్షణ చికిత్స కోసం వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం సంఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ ఘటనపై గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. మృతుల్లో చిన్నారులు ఉన్నట్లు సమాచారం రావడంతో

పలువురు ఆందోళనకు గురయ్యారు. ఇంకా పలువురు మంటల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముంది. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపిన తర్వాత ప్రమాదానికి గల కారణాలు వెల్లడిస్తామని రాజ్‌కోట్ పోలీస్ కమిషనర్ రాజు భార్గవ్ తెలిపారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు.

ప్రజాధనంతో పార్కులు నిర్మించి.. నిర్వహణ మరిచిన అధికారులు...

అసాంఘిక కేంద్రాలుగా కే పీ హెచ్ బీ కాలనీ పార్కులు...

అసాంఘిక కార్యకలాపాలు చేపడుతున్న వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలి...

పార్కుల నిర్వహణ జిహెచ్ఎంసి చేపట్టాలి : శేరి సతీష్ రెడ్డి...

కూకట్‌పల్లి, మే 25 (నమస్తే ఉదయం):
కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో పలు పార్కులను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బృందం శనివారం పార్కులు సందర్శించి పరిశీలించారు. పార్కుల మెయింటెనెన్స్, పార్కుల్లో ఉన్న సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా అవసరాల కోసం పేరుతో హౌసింగ్ బోర్డ్ కాలనీలో అవసరాలు లేనప్పటికీ ఖాళీ స్థలాలను కమిషన్ల కోసం పార్కులను నిర్మించారని అన్నారు. నిర్మించిన పార్కుల నిర్వహణ జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో జరగాలని అయితే ఇక్కడ మాత్రం బి ఆర్ ఎస్ నాయకులు పార్కులో తిష్ట వేసి సొంత జాగరుగా వాడుకుంటున్నారని ఆరోపించారు. అంతేగాక కేపీహెచ్బీ ఎలసి ఫ్లాట్స్ ప్రాంతంలో గల పార్కుల్లో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని వీటిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధి అంటే ప్రజాధనంతో నిర్మించి పట్టించుకోకుండా ఉండడం కాదని, గత ప్రభుత్వం హయంలో

పార్క్ లో డెవలప్మెంట్ కోసం అని కోట్ల రూపాయలు నిధులు వేచించి టెండర్లు పిలిచి కమిషన్ల కోసం పనులు చేపట్టి నిర్వహణ బాధ్యత మరిచిపోయారని వెంటనే జిహెచ్ఎంసి అధికారులు పార్కులను పరిశీలించి ప్రజా అవసరాలకు వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.

ఈ విషయమై తాము జిహెచ్ఎంసి అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని శేరి సతీష్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రాజు, మహిళా అధ్యక్షురాలు పొన్నం రజిత గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, ఫణీంద్ర కుమార్, మేకల మేకలు, నాగమల్లేశ్వరరావు, బాబ్జి, నితీష్ కుమార్ గౌడ్, కిరణ్, సాయి తేజ గౌడ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

కన్వీనర్ కోటాలోని వందశాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకు దక్కాల్సిందే

- స్థానికత అంశంపై స్పష్టత ఇవ్వాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్, (నమస్తే ఉదయం):
తెలంగాణ రాష్ట్రం అవత రించి పదేళ్లు పూర్తి అవు తున్న నేపథ్యంలో వైద్య విద్య ప్రవేశాలకు సంబం ధించి స్థానికత అంశంపై స్పష్టత ఇవ్వడంతో పాటు, మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోట సీట్లు 100% తెలంగాణ విద్యార్థులకు దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసు కోవాలి. జూన్ మూడో వారంలో అడ్మిషన్ల

మిగతా.. 2లో

జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం

వచ్చే ఏడాది ఏప్రిల్ 23తో అకడమిక్ ముగింపు

దసరా, సంక్రాంతి సెలవుల తేదీలు ప్రకటించిన విద్యాశాఖ

హైదరాబాద్,మే25(నమస్తే ఉదయం):
తెలంగాణలో 2024-25 విద్యా సంవత్సర క్యాలెండర్‌ను అధికారులు విడుదల చేశారు. జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. వచ్చే ఏడాది 23 ఏప్రిల్ వరకు కొనసాగ నున్నాయి. తెలంగాణలోని పాఠశాలలకు సంబంధించిన 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన అకడమిక్

క్యాలెండర్‌ను ప్రభుత్వంవిడుదల చేసింది. ఈ విద్యాసంవత్సరంలో మొత్తం 229 రోజులు స్కూళ్లు పని చేయనున్నాయి. ఈ అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం జూన్ 12న పాఠశాలలు ప్రారంభమై ఏప్రిల్ 23 వరకు కొనసాగనున్నాయి. 2025 ఫిబ్రవరి 28 లోపు పదో తరగతి ప్రి ఫైనల్ పరీక్షలు ముగియనున్నాయి. మార్చిలో ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 2 నుంచి 14 వరకు దసరా సెలవులు, డిసెంబర్ 23 నుంచి 27 వరకు క్రిస్మస్ సెలవులు, జనవరి 13 నుంచి 17 వరకు

మిగతా.. 2లో

రేవంత్.. బస్తీమే సవాల్!

- టైం మీరు చెప్పినా సరే మమ్మల్ని చెప్పమన్నా సరే
- పౌరసరఫరా శాఖలో అవినీతిపై నిజనిర్ధారణ కమిటీ
- మౌనం అంగీకారమేగా...ఇప్పటికైనా వాస్తవాలు తేల్చండి
- ప్రజల తరపున 19 ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి
- సీఎం రేవంత్‌కు బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి లేఖ
- ధాన్యం కొనుగోళ్లు, సన్నబియ్యంలో అక్రమాలపై ప్రశ్నలు
- సమాధానం చెప్పాల్సిన మంత్రి తప్పించుకుంటారా?
- బహిరంగ చర్చకు ఎప్పుడైనా..ఎక్కడైనా సిద్ధమే
- ఆధారాలతో సీబీఐకు ఫిర్యాదు చేస్తామని వెల్లడి

హైదరాబాద్, (నమస్తే ఉదయం):
రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు, సన్నబియ్యం కొనుగోలు, రేషన్ సరుకుల సరఫరాలో చాలా అవకతవకలు జరిగాయని మరోసారి బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. తాను ఆధారాలతో సహా బయటపెట్టినా సంబంధిత శాఖ మంత్రి మౌనంగా ఉండటమంటే అక్రమాలు

మిగతా.. 2లో

ఒకే గొడుకు కిందకు విపత్తు నిర్వహణ వ్యవస్థ

- జూన్ 4లోపు ప్రణాళిక సిద్ధం చేయండి
- నాళాల పూడికతీతలో నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు
- ఎన్నికల కోడ్ ముగిశాక నగరంలో తనిఖీ చేస్తా
- నిర్లక్ష్యం వహించిన వారిపై వేటు తప్పదు
- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, (నమస్తే ఉదయం):
హైదరాబాద్ మహానగరానికి సంబంధించి వివిధ విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శనివారం ఆయన వర్షాకాలం రానున్న దృష్ట్యా అధికారులతో సమీక్షించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందించాలని, కేవలం వర్షాకాలంలో మాత్రమే కాకుండా 365 రోజులు పనిచేసేలా వ్యవస్థను తయారు చేయాలని సూచించారు. ఒక్కో విభాగం నుంచి ఒక్కో అధికారి బాధ్యత వహించేలా వ్యవస్థ ఉండాలి. జూన్ 4 లోగా పూర్తి ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. నాళాల పూడిక తీతలో నిర్లక్ష్యం వహించరాదని

మిగతా.. 2లో

డ్రగ్స్‌పై ఉక్కుపాదం

కఠిన చర్యలు తీసుకోవాల్సిందే

వర్షాకాలంలో ముందస్తు చర్యలకు సిద్ధం కావాలి

కమాండ్ కంట్రోల్ రూమ్ సందర్శించిన సిఎం రేవంత్

డిజిపి, సిఎస్‌లతో పలు అంశాలపై సమీక్ష

హైదరాబాద్,మే25(నమస్తే ఉదయం):
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతోంది. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా చేయాలని భావించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌కు సీఎం హోదాలో తొలిసారి రేవంత్ రెడ్డి అక్కడికి వెళ్లారు. కమాండ్ కంట్రోల్‌లో ఉండే అధికారులు విధులు, ఇతర అంశాలపై

సమీక్షిస్తుంచినట్లు తెలుస్తోంది. నార్కోటిక్స్ బ్యూరో పనితీరుపై ఆరా తీసిన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణలో డ్రగ్స్ అనే పదం వినిపించకూడదు అని ఆదేశించారు. డ్రగ్స్‌ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే యువతపై డ్రగ్స్, మత్తు పదార్థాలు తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు.

మిగతా.. 2లో

చైనా ఆక్రమణలపై నోరు మెదపరేం..

హిమాచల్ ఎన్నికల ప్రచారంలో ఖర్గే విమర్శలు

సిమ్లా,మే25(నమస్తే ఉదయం):
భారత్‌లోని భూభాగాలను చైనా ఆక్రమించడాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. ఆ దేశం మన ప్రాంతాలను ఆక్రమించినా.. ప్రధాని ఇంకా ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హిమాచల్ ప్రదేశ్‌లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొన్న ఖర్గే.. మోదీపై విమర్శలు గుప్పించారు. నాటి భారత ప్రభుత్వం పాకిస్థాన్‌తో పోరాడి బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం తెచ్చిపెట్టింది. భారత్ భూభాగాలను చైనా ఆక్రమించింది. ఇక్కడ రోడ్లు, ఇళ్ల నిర్మాణాలను చేపట్టింది. అయినా.. ప్రధాని నరేంద్ర

మిగతా.. 2లో

చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యాదవ్ దంపతులు

చార్మినార్, మే25 (నమస్తే ఉదయం):
పాతబస్తీ లోని చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్,సీమా యాదవ్ దంపతులు దర్శించుకున్నారు. శని వారం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ , భార్య సీమా యాదవ్ లతో కలిసి భాగ్యలక్ష్మి ఆశీస్సులు తీసుకున్నారు. సందర్భంగా భాగ్యలక్ష్మి ఆలయ ట్రస్ట్ శశికళ సీఎం మోహన్ యాదవ్ దంపతులకు జ్ఞాపికను అందజేశారు.

మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ దంపతులకు జ్ఞాపికను అందజేస్తున్న భాగ్యలక్ష్మి ఆలయ ట్రస్ట్ శశికళ

ఒకే గొడుకు కిందకు విపత్తు నిర్వహణ వ్యవస్థ

(మొదటిపేజీ తరువాయి..)

హెచ్చరించారు. పూడిక తీసిన చెత్తను సమీప ప్రాంతా లకు తరలించాలని, క్వారీ ఏరియాలను గుర్తించి ఆ ప్రాంతా లకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓపెన్ సెల్లార్ గోతుల దగ్గర చర్యలు చేపట్టాలి. కోడ్ ముగిసిన తరువాత ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తా. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఓపెన్ సెల్లార్ గుంతల వద్ద ముందు జాగ్రత్త గా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, వాటికి బారికేడిరగ్ ఉండేలా చూడాలని తెలిపారు. వరద తీవ్రత ఎక్కువగా ఉండే ప్రాంతా ల్లో శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని, కంటోన్మెంట్ ఏరియాలో నాళాల సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టండి.. యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించండి. సమస్యాత్మక నాళాల వద్ద అవసరమైతే ప్రతిరోజు క్లీనింగ్ చేపట్టాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని కోరారు. విద్యుత్ నిర్వహణ సరైన విధంగా ఉండేలా ఆ శాఖ అధికారులు చూడాలని కోరారు. హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతినేలా వ్యవహరిస్తే సహించేది లేదని, నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని హెచ్చరించారు. పనిచేసే వారిని ప్రోత్సహించి ఉన్నత స్థానం కల్పిస్తామని తెలిపారు.

కన్వీనర్ కోటాలోని వందశాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకు దక్కాల్సిందే

(మొదటిపేజీ తరువాయి..)

ప్రక్రియ మొదలవుతున్న క్రమంలో ప్రభుత్వం తక్షణం స్పందించి స్పష్టత ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేయాలి. లేదంటే వైద్య విద్య చదివే అవకాశాలను తెలంగాణ విద్యార్థులు తీవ్రంగా కోల్పోతారు.తెలంగాణ ఏర్పాటుకు ముందున్న 20 మెడికల్ కాలేజీల్లోని 2,850 సీట్లలో కాంపిటెంట్ అథారిటీ కోటా కింద 1,900 సీట్లు ఉన్నాయి. ఇందులో 15 శాతం అన్ రిజర్వుడు కోటా అంటే 280 సీట్లు తెలం గాణ విద్యార్థులు నష్టపోతారు. దీంతోపాటు నిమ్స్ సహా ఇతర మెడికల్ కాలేజీల్లోని దాదాపు 150 పీజీ సీట్లు కోల్పోతారు.

ఎంబీబీఎస్/పీజీ అడ్మిషన్ల ప్రక్రియ సమీపిస్తున్న ప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ముఖ్యమైన విషయా లను పట్టించుకోకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటం దురదృష్టకరం. తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలు కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందుతున్నది. ప్రభుత్వ తీరుతో తల్లి దండ్రులు, విద్యార్థులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టం మేరకు 2014 నుండి కన్వీనర్ కోటాలో 15% సీట్లకు తెలంగాణతో పాటు, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సైతం పోటీపడే వెసులుబాటు కల్పించారు. ఇదే విధానం కొనసాగితే, 2014 తర్వాత ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కాలేజీల్లో కూడా 15శాతం అన్ రిజర్వుడు కోటా అమలు చేయాల్సి ఉంటుంది. దీని వల్ల దాదాపు 520 సీట్లు తెలంగాణ విద్యార్థులు కోల్పోవాల్సి వస్తుంది. దీన్ని నివారించేందుకు గాను తెలంగాణ ప్రభుత్వం, అన్ రిజర్వుడు కోటాను కేవలం పాత 20 మెడికల్ కాలేజీలకు మాత్రమే పరిమితం చేసింది.

దీనికోసం, ఆర్గనైజేషన్ ఆక్ట్ మరియు ఆర్టికల్ 371ణ నిబంధనలకు లోబడి తెలంగాణ స్టేట్ మెడికల్/ డెంటల్ కాలేజెస్ అడ్మిషన్ రూల్స్ కు సవరణ చేస్తూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం, 2014 జూన్ 2 తర్వాత ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల్లోని కాంపిటేటివ్ అథారిటీ కోటాలోని 100 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకే రిజర్వ్ చేయడం జరిగింది. ఈ నిర్ణయం వల్ల తెలంగాణ విద్యార్థులకు 520 మెడికల్ సీట్లు అదనంగా లభించాయి.

అయితే ప్రస్తుతం జూన్2 తో విభజన చట్టానికి కాలం చెల్లుతుందటంతో పాత మెడికల్ కాలేజీలోని 100% కన్వీనర్ కోటా సీట్లను కూడా తెలంగాణ విద్యార్థులకు దక్కేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ సేవలు చేరువ చేయడంతో పాటు, తెలంగాణ విద్యార్థులకు వైద్య విద్య అందించేందుకు కేసీఆర్ గారు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ప్రారంభించారు.తెలంగాణ ఏర్పాటుకు ముందు ప్రభుత్వ, ప్రైవేటులో కలిపి రాష్ట్రంలో 20 మెడికల్ కాలేజీలు ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 56కు చేర్చించింది నాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం. దీంతో తెలంగాణలో 2850 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే ఉంటే, ఇప్పుడు 8340 సీట్లకు పెరిగింది. ఎంబీబీఎస్, పీజీ సహా ఇతర వైద్య విద్య అభ్యసించాలనుకునే తెలంగాణ బిడ్డలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే, స్థానికత అంశంపై స్పష్టత ఇవ్వాలి. కన్వీనర్ కోటాలోని 100% సీట్లు తెలంగాణ విద్యార్థులకు దక్కేలా చూడాలి. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని డాక్టర్ కావాలనుకునే వైద్య విద్యార్థుల అవకాశాలు మెరుగుపరచాలి.

చైనా ఆక్రమణలపై నోరు మెదపరేం..

మొదటిపేజీ తరువాయి..

మోదీ మౌనంగా ఉన్నారు. ఇప్పుడు మీ 56 అంగుళాల ఛాతీ ఎక్కడ ఉందని ఖర్గే ప్రశ్నించారు. 2023లో హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వరదలు వచ్చిన సందర్భాన్ని గుర్తు చేస్తూ.. మోదీ సర్కార్‌పై ఖర్గే విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. వరదలతో హిమాచల్ అతలాకుతలమైంది. నాడు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేల కోట్ల సాయం కోరినా కేంద్రం స్పందించకపోవడం బాధాకరం. రాజ్యాంగం, దేశ ప్రజలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా శ్రమిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ప్రభుత్వంలో ఉన్న 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తాం అని హామీ ఇచ్చారు.

గెలిపిస్తే ప్రజల గొంతుకగా మారుతా

- ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డి

వరంగల్,మే25(నమస్తే ఉదయం): తనను గెలిపిస్తే ప్రజల సమస్యలపై పోరాడతానని నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు. ప్రజల గొంతుకగా ప్రశ్నిస్తానని తెలిపారు. వరంగల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం నాడు రాకేశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. విద్యావంతులు, మేధావులు భవిష్యత్ గురించి ఆలోచించి తీర్పు ఇవ్వాలని కోరారు. తెలంగాణ ప్రజలకు మంచి కోసం మేధావులు ఆలోచించి ఓటు వేయాలన్నారు. దేశంలో చట్టసభలకు గొప్ప గొప్ప మేధావులు వెళ్లారని, ఇప్పుడు ద్రోహులు, బ్లాక్ మెయిలర్లు పోటీ చేస్తున్నారని రాకేశ్ రెడ్డి అన్నారు. ఉద్యోగులు ఎలాంటి బెదిరింపులు లేకుండా పనిచేయాలని, ప్రశాంతంగా ఎవరి వ్యాపారాలు వారు చేసుకోవాలని.., దీనికి కోసం ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపాలని కోరారు. ప్రజల తరఫున ప్రశ్నించే వారెవరు? ప్రభుత్వానికి తొత్తులుగా మారెవారెవరు అనేది గ్రహించాలని సూచించారు. తాను రైతు బిడ్డనని, బిట్స్ పిలానీలో గోల్డ్ మెడలిస్తునని చెప్పారు. అమెరికాలో ఏడేండ్లు ఉద్యోగం చేశానని, పుట్టినగడ్డ రుణం తీర్చుకునేందుకు సేవ చేసేందుకు ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. అధికారం కోసం ఎప్పుడూ పాకులాడలేదని, ఒక ఆశయంతో వచ్చినట్లు చెప్పారు. బీజేపీలో ఉన్న కార్యకర్తలు కూడా తనతో పని చేశారని అన్నారు. తాను ఏ పార్టీలో పనిచేసినా ప్రజల పక్షాన ప్రజాసమస్యల కోసం పోరాడుతానని చెప్పారు. సమాజ భవిష్యత్ కోసం ఏ నాయకుడిని ఎన్నుకోవాలనేది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆలోచించాలని కోరారు.

మెగా డిఎస్సీ పేరుతో కాంగ్రెస్ దగా...

నిరుద్యోగులకు టోపీ పెట్టే యత్నాలు

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,మే25 (నమస్తే ఉదయం): జాబ్ క్యాలెండర్ పేరిట కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా రాలేదు అని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అనేక మోసాలు జరుగుతున్నాయి. 2 లక్షలు ఉద్యోగాలు ఏడాదిలో ఇస్తామన్నారు. ఒక్క నోటిఫికేషన్ కూడా రాలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రూప్-1 కింద 503 పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తే.. దాన్ని రద్దు చేసి కొత్తగా 60 పోస్టులు కలిపి మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చారు. దాన్ని కొత్త నోటిఫికేషన్ అంటున్నారు. 50 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తమన్నాడు. తాము 5,089 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే దాన్ని కూడా రద్దు చేశారు. అయితే 50 వేల ఉద్యోగాలతో డీఎస్సీ నోటిఫికేషన్ వస్తదని అనుకుంటే.. 5,089 పోస్టులకు అదనంగా మరో 5913 కలిపి 11 వేల ఉద్యోగాలతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా నోటిఫికేషన్లు ఇచ్చిందేమీ లేదు. ఇవ్వకపోగా 2 లక్షల ఉద్యోగాల మాట తుంగలో తొక్కారు. జాబ్ క్యాలెండర్ అతిగతి లేదు. 4 వేల నిరుద్యోగ భృతి హామీ ఇవ్వలేదని భట్టి విక్రమార్క పచ్చి అబద్ధం చెప్పారు అని కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నిర్వహించే రాత పరీక్షలకు రూపాయి కూడా ఫీజు తీసుకోనని రేవంత్ అన్నాడు. టెట్ ఫీజును 400 నుంచి 2 వేలు చేశాడు. ఇది వాస్తవం. ఇంకో దారుణం ఏంటంటే.. మేం కష్టపడి పరిశ్రమలు తెస్తే..వాటిని రేవంత్ పాతరేస్తున్నాడు. ఫార్మా సిటీ పేరిట 12 వేల ఎకరాల్లో ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మా క్లస్టర్ పెట్టి, ప్రత్యక్షంగా, పరోక్షంగా 5 లక్షల ఉద్యోగాల సృష్టికి రంగంమంతా సిద్ధం చేస్తే దానిని కూడా రేవంత్ రద్దు చేశారు. ఫార్మా సిటీని పక్కనపెట్టి.. రియల్ ఎస్టేట్ చేస్తానని రేవంత్ రెడ్డి అంటున్నాడని కేటీఆర్ ధ్వజమెత్తారు.

జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

సంక్రాంతి సెలవులు ఇవ్వనున్నారు. ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 వరకు, అప్పర్ ప్రైమరీకి ఉదయం 9 నుంచి 4.15 వరకు తరగతులు జరగనున్నాయి. జంటనగరాల్లో ఉదయం 8.45 నుండి సాయంత్రం 4 వరకు హై స్కూల్స్ నడవనున్నాయి. ప్రతీ రోజూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఐదు నిమిషాల పాటు యోగా, మెడిటేషన్ క్లాసులు ఉండనున్నాయి. 45 నిమిషాల పాటు లంచ్ బ్రేక్ ఉండనుంది. ప్రతి అరు నెలలకు విద్యార్థులందరికీ హెల్త్ చెకప్ చేయాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రతి పాఠశాలల్లో 90 శాతం విద్యార్థుల అటెండెన్స్ నమోదు అయ్యేలా చూడాలంది విద్యాశాఖ. విద్యార్థులు పాఠశాలలకు రెగ్యులర్ గా వచ్చేలా ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ శ్రద్ధ వహించాలని ఆదేశించింది.

డ్రగ్స్‌పై ఉక్కుపాదం

మొదటిపేజీ తరువాయి..

నార్కోటిక్స్ బ్యూరోకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకబడ్జెట్ కేటాయించింది. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఇదివరకే ఆదేశించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలు అరికట్టడంతో పాటు అవి ఎక్కడి నుంచి వస్తున్నాయో గుర్తించి చర్యలు తీసుకోవడంపై చర్చించారు. ఇటీవల బెంగళూరు శివారులో జరిగిన రేవ్ పార్టీ తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపింది. టాలీవుడ్ సెలబ్రిటీలు, వ్యాపారవేత్తలు, రాజకీయ నేతలు ఆ పార్టీలో డ్రగ్స్ వినియోగించారని బెంగళూరు పోలీసులు ప్రకటించడంతో ఈ సమీక్షపై ఉత్కంఠ నెలకొంది. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను శనివారం సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి కమాండ్ కంట్రోల్‌కు వచ్చిన ఆయనకు సీఎస్ శాంతికుమారి, డీజీపీ రవి గుప్తా ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి సెక్యూరిటీ వింగ్, డ్రగ్స్ కంట్రోల్ వింగ్‌లను సీఎం పరిశీలించారు. అధికారుల విధుల గురించి తెలుసుకుని, వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నార్కోటిక్స్ బ్యూరోకు బడ్జెట్ కేటాయించిన నేపథ్యంలో దానిపై చర్చించారు. డ్రగ్స్ నిర్మూలనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్లోనే ఇతర విభాగాల అధికారులతోనూ సీఎం సమీక్ష చేపట్టారు. రాబోయే వర్షాకాలానికి సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై చర్చించారు. పోలీస్, ట్రాఫిక్, జీహెచ్ఎంసీ, విద్యుత్, వాతావరణశాఖతో పాటు ఇతర విభాగాల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణలో మళ్లీ పెరిగిన ఎండలు

ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలకుపైగా నమోదు

వర్షాలు తగ్గుముఖంతో మారిన వాతావరణం

హైదరాబాద్,మే25 (నమస్తే ఉదయం): తెలంగాణలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పాటు..ఎండలు దంచి కొడుతున్నాయి. మళ్లీ ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. ఈ క్రమంలో రాబోయే ఐదురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. శనివారం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది. గడిచిన 24గంటల్లో వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో మోస్తరు వర్షాపాతం నమోదైంది. పలు జిల్లాల్లో తేలికపాటి జల్లులు కురిశాయి. ఇక నైరుతి రుతుపవనాలు నైరుతి బంగాళాఖాతంలో మరికొన్ని ప్రాంతాలు, ఆగ్నేయ బంగాళాఖాతంలో మిగతా ప్రాంతాలకు విస్తరించాయని అమరావతి వాతావరణ విభాగం పేర్కొంది. రాబోయే 24గంటల్లో నైరుతి బంగాళాఖాతం, మధ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, ఈశాన్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల మీదుగా ముందుకు సాగేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది. ఈస్ట్ సెంట్రల్ బంగాళాఖాతంపై ఏర్పడిన తీవ్ర అల్పపీడనం గత ఆరుగంటల్లో గంటకు 17 కిలోమీటర్ల వేగంతో దాదాపు ఉత్తరం వైపుగా కదులుతోందని.. పేర్కొంది. ఉత్తర వైపు కదులుతూ సాయంత్రం నాటికి తూరు మధ్య కదులుతూ ఆదివారం ఉదయం నాటికి తీవ్ర తుఫానుగా మారి అర్ధరాత్రి సాగర్ ద్వీపం, ఖేపుపరా మధ్య బంగ్లాదేశ్, ఆనుకొని పశ్చిమ బెంగాల్ తీరాలను దాటుతుందని పేర్కొంది.

రేవంత్.. బస్తీమే సవాల్!

(మొదటిపేజీ తరువాయి..)

జరిగాయని ఒప్పుకున్నట్లేనని తెలిపారు. అందుకే వాస్తవాలు తేల్చాలని ముఖ్య మంత్రికి బహిరంగ లేఖ రాశానని తెలిపారు. శనివారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సీఎంకు రాసిన లేఖను మీడియా సమావేశంలో విడుదల చేశా రు. పౌరసరఫరా శాఖలో జరిగిన అవినీతి అక్రమాలకు సంబంధించి మరిన్ని ఆధారాలను బయటపెట్టారు.

నిజనిర్ధారణ కమిటీ వేసి వాస్తవాలు తేల్చాలి

తాను చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజనిర్ధారణ కమిటీ వేసి వాస్తవాలను తేల్చాలని కోరారు. పేదలకు పిడిఎస్ ద్వారా ప్రతి నెలా పంపిణీ చేసే నాణ్యమైన రేషన్ బియ్యం, ధాన్యం కొనుగోలు, గన్నీ బ్యాగులు, ఇలా అనేక విషయాల్లో వేల కోట్ల నిధులు కేంద్రం సాయం అందిస్తోందని తెలిపారు. అలాంటి నిధులను దుర్వినియోగం చేసేలా పౌర సరఫరాల శాఖలో జరుగు తున్న అక్రమాలపై విచారణ జరిపించాలని కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐకి కూడా ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.

19 ప్రశ్నలకు సమాధానం చెప్పండి

తాను చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పుకుండా సంబంధిత శాఖ మంత్రి ముఖం చాటేశారని, కార్యకర్తలతో కేసులు పెట్టిస్తూ బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు. ప్రజాగొంతుకగా ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించడం తప్పా అని ప్రశ్నించారు. అందుకే తెలంగాణ ప్రజల తరపున ప్రభుత్వానికి 19 ప్రశ్నలను సంధిస్తున్నానని, ముందు వాటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

1. నిబంధనల ప్రకారం సరైన సమయానికి కస్టమ్ మిల్లింగ్ రైసును ఇవ్వక పోవడంతో డిఫాల్టర్ల జాబితాలో చేరిన మిల్లర్ల లిస్ట్ బయటపెట్టండి. కొందరు మిల్లర్లపైనే చర్యలు తీసుకుని, మిగిలిన వారికే ఈ సీజన్‌లో ధాన్యాన్ని లెవీ కోసం ఇవ్వడం వెనక మతలబేంటి?
2. అనేక జిల్లాల్లో రైసు మిల్లులు నడవకున్నా...ఉన్నట్లు చూపించడం వాస్తవం కాదా? మిల్లులు ఉంటే దానికి సంబంధించిన కరెంట్ బిల్లులు, అందులో పని చేస్తున్న సిబ్బంది వివరాలు ఉండాలి కదా? ఆ బోగస్ మిల్లులలో స్టాక్ లేకు న్నా...సీఎంఆర్ ఇవ్వకుండా...రీ సైక్లింగ్ రైస్ ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకో లేదు ఎందుకని? నాలుగైదేళ్లుగా సీఎంఆర్ నిల్వలపై ఆడిట్ జరగని విషయం వాస్తవం కాదా?
3. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా ఆదిలాబాద్, నల్గొండ, యాదాద్రి, జగిత్యాల జిల్లాల్లో ఎందరో మిల్లర్ల దగ్గర మీరిచ్చిన స్టాక్ లేకపోయినా వారిపై చర్యలు తీసుకోకుండా కాపాడటంలో ఉన్న ఆంతర్యం ఏమిటి? ఇందుకోసం వారి దగ్గర అనేక కోట్లు చేతులు మారుతున్న సమాచారం వాస్తవం కాదా?
4. సరైన ట్రెముకు సీఎంఆర్ ఇవ్వకుండా మోసాలకు పాల్పడిన ఎంతమంది మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్టు ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేశారు? అందరిపై ఎందుకు కేసులు పెట్టలేదు? రెవెన్యూ రికవరీ చట్టం నుంచి కూడా తప్పించుకునేలా మిల్లర్లు వేస్తున్న ఎత్తుగడలకు కౌంటర్‌గా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది?
5. మిల్లర్లు సకాలంలో కస్టమ్ మిల్లింగ్ రైస్ ఇవ్వకుండా తీరిగ్గా ఏడాది తర్వాత పీడీఎస్ బియ్యాన్ని కిలో పది రూపాయలకు కొనుగోలు చేసి వాటిని సీఎంఆర్ గా రీసైక్లింగ్ చేస్తున్నది వాస్తవం కాదా? ఇలా మిల్లర్లు ప్రభుత్వాన్ని మోసగిస్తూ చేస్తున్న కుంభకోణం ఎన్ని వేల కోట్లు ఉంటుందని అంచనా?
6. కొందరు మిల్లర్లు ఇలా అప్పగిస్తున్న సీఎంఆర్ బియ్యం, పీడీఎస్ రీసైక్లింగ్ బియ్యం కాదని చెప్పే నైపుణ్యం, టెక్నాలజీ సివిల్ సప్లయిస్ అధికారుల వద్ద ఉందా? రేషన్ షాపులలో ఇప్పుడు బియ్యం ఇవ్వకుండా దానికి బదులుగా వినియోగదారులకు కిలోకు రూ.10 చొప్పున ఇచ్చి డీలర్లు చేతులు దులు పుకుంటున్నది వాస్తవం కాదా? కొన్ని చోట్ల బియ్యం స్టాక్ లేకుంటే బియ్యానికి బదులు ఏదైనా బరువు పెట్టి థంబ్ యాక్సిస్ చేస్తున్నది వాస్తవం కాదా?
7. మిల్లర్లు చేస్తున్న ఈ మోసాల వల్ల సివిల్ సప్లయిస్ శాఖకు ఇప్పటివరకు ఎంత నష్టం వచ్చింది? సివిల్ సప్లయిస్ శాఖ ప్రస్తుతం ఎంత మేరకు అప్పుల్లో ఉంది? ఏటా ఎంత మేర వడ్డీలు చెల్లిస్తోంది?
8. రైసు మిల్లర్ల వద్ద పెండిరగులో ఉన్న ధాన్యాన్ని విక్రయించేందుకు జారీ చేయాల్సిన టెండర్ల కోసం గైడ్‌లైన్స్ రూపొందించేందుకు ఈ ఏడాది జనవరి 25న జీవోఎంఎస్ నెంబర్ 01 ప్రకారం ప్రిన్సిపల్ సెక్రటరీ ప్లానింగ్ డిపార్ట్ మెంట్ ఛైర్మన్‌గా ఐదుగురు సభ్యులతో కమిటీ వేశారు. మరి అదేరోజు గైడ్‌లైన్స్ డీటైల్డ్ నోటీస్ ఎలా ప్రిపేర్ చేశారు? అదే రోజున గ్లోబల్ టెండర్లు ఎలా జారీ చేశారు?
9. మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కేంద్ర ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలీవరీకి గడువు కోరుతూ లేఖ రాసింది. దీనికి కేంద్రం స్పందించి మే 15 వరకు గడువు ఇస్తున్నట్లు మార్చి 1న లేఖ పంపంది. మే 15 వరకు కేంద్రం గడువు ఇచ్చినా...రాష్ట్ర ప్రభుత్వం ఇదే బియ్యానికి సంబం ధించిన వరి ధాన్యానికి జనవరి 25న టెండర్లు ఖరారు చేయడం వెనుక మతలబు ఏమిటి? హడావిడిగా ఒకేరోజులో కమిటీ ఏర్పాటు, గైడ్‌లైన్స్ రూప కల్పన, టెండర్లు ఇచ్చేసి ఫిబ్రవరిలో గడువు పెంచాలని కేంద్రానికి లేఖ రాయ డం ఎందుకు? ఇందులో ఏదో గోల్‌మాల్ ఉందనే విషయం అందరికీ అర్థమవుతోంది కదా?
10. ఏప్రిల్ 18న కొందరు రైస్ మిల్లర్లతో జలసౌధలో పౌర సరఫరాల శాఖ మంత్రి, కమిషనర్ మాట్లాడిన అంశాలేంటి? ఆ రోజు మీరు గ్లోబల్ టెండర్స్ అని చెప్పితే అందులో పాల్గొందామని పంజాబ్, హర్యానా నుంచి వచ్చిన కొంద రు ట్రేడర్లను, లోకల్ జీఎస్టీ రిజిస్ట్రేషన్, ఆఫీస్ హైదరాబాద్‌లో ఉండాలని కండిషన్ పెట్టి తిరస్కరించ లేదా? జలసౌధలో జరిగిన మీటింగులో బగాడియా రైస్ ఎక్స్‌పోర్టర్స్, గురునానక్ రైస్ అండ్ జనరల్ మిల్స్ వంటి కంపెనీలు టెండరులో పాల్గొనే అవకాశం తమకు కూడా ఇవ్వాలని కోరిన మాట వాస్తవం కాదా? ఇలా మీరనుకున్న వారికే ఈ టెండర్లు ఇచ్చిన మాట వాస్తవం కాదా?
11. ఆ రోజున కమిషనరు ... తాను డ్రైరెక్టర్ జనరల్ స్థాయ్ని పోలీస్ ఆఫీసర్‌ను అని ట్రేడర్లను భయపెట్టలేదా? వేరే రాష్ట్ర ట్రేడర్లను తప్పించి మీరనుకున్న వారికి టెండర్లు కట్టబెట్టారు. ఆ రోజు టెండర్ రేటు క్వింటాలు ధాన్యానికి రూ.2007గా ఖరారైంది కదా... ఈ రేటును రూ.2223కు పెంచి.. అంటే రూ. 216 అదనంగా ప్రతి క్వింటాకు ఇవ్వాలని మీరు డిమాండ్ చేసింది వాస్తవం కాదా? దాని కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసుకున్నది వాస్తవం కాదా? దాంతో రైసుమిల్లర్ల అసోసియేషన్ నేతలు భయపడి మీరు ఖరారు చేసిన మొత్తా నికి అంగీకరించింది వాస్తవం కాదా? ఇలా మిల్లర్లను భయపెట్టి కేసులు పెడతా మంటూ అరాచకం చేసింది వాస్తవం కాదా ..?
12. ధాన్యం టెండర్లు దక్కించుకున్న బిడ్డర్లను మధ్యలో పెట్టి మిల్లర్లతో వసూలు దందా చేస్తున్నది వాస్తవం కాదా? బిడ్డర్ల కలెక్షన్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు కానీ, మిల్లర్ల దగ్గర వసూళ్ల కోసం టాస్క్‌ఫోర్స్‌ను అడ్డం పెట్టుకుని భయపెడుతున్నది వాస్తవం కాదా? కోట్లాది రూపాయాలు చేతులు మారిన సంగతి వాస్తవం కాదా?
13. ఏప్రిల్ 18న జలసౌధలో మీరు అపాయింట్ చేసిన కాంట్రాక్టర్లతో వంద రూపాయల స్టాంప్ పేపరుపై ఎంవోయూ చేయించి మిల్లర్లతో బలవంతగా అగ్రిమెంట్ క్వింటాకు రూ.2007గా ఉన్న బిడ్ ధరను రూ.2223కు పెంచి అదనంగా రూ.216కు అగ్రిమెంట్ చేయించిన మాట వాస్తవం కాదా? 35 లక్షల మెట్రిక్ టన్నులకు రూ.216 చొప్పున దాదాపు రూ.800 కోట్లు అదనంగా వసూళ్ల మాట వాస్తవం కాదా? ఇవి ఎవరి ఖాతాలోకి వెళ్లాయి?
14. టెండర్లు దక్కించుకున్న బిడ్డర్లు 68 రోజుల్కెనా ధాన్యాన్ని లిఫ్టు చేయలేదని ఏప్రిల్ 30న వారికి నోటీసు ఇచ్చారు. టెండర్ల నిబంధనల ప్రకారం బిడ్డర్లు మే 23 లోపల మెటీరియల్‌ను లిఫ్టు చేయాలి. మరి గడువు ముగిసిం

హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలి : మాధవరం కాంతారావు

కూకట్‌పల్లి, మే 25 (నమస్తే ఉదయం):
జూన్ ఒకటవ తేదీన శ్రీ హనుమాన్ జన్మోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న శ్రీ వీర హనుమాన్ ఏక్తా యాత్రకు సంబంధించిన ముందస్తు కార్యాచరణ సమావేశం శనివారం కూకట్ పల్లి అసెంబ్లీ పరిధిలోని 115వ డివిజన్– బాలాజీ నగర్ కాలనీ శ్రీ సంజీవినీ హనుమాన్ దేవాలయం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ర్యాలీకి సంబంధించిన ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ కూకట్ పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హిందూ ఏక్తా ర్యాలీలో ప్రతిఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ అభియాన్ కమిటీ సభ్యులు, సంజీవని హనుమాన్ దేవాలయ సభ్యులు, హిందూ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

రణధీర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో పళ్ళ పంపిణీ

శంషాబాద్, మే 25(నమస్తే ఉదయం):
యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిన్న గోల్కొండ సింగిల్ విండో మాజీ చైర్మన్ గుర్రం రణధీర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ నాయకులు రణధీర్ రెడ్డి అభిమానులు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. శంషాబాద్

మండలంలోని పెద్ద తూప్రా గ్రామంలో ఉన్న వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి పళ్ళను పంపిణీ చేశారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకుడు రణధీర్ రెడ్డి మరిన్ని పుట్టినరోజులను స్నేహితులు బంధుమిత్రుల మధ్యన సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ నాయకులు నసీరుద్దీన్. గుంటి ప్రవీణ్.(మిట్టు). శుభోద్ స్వరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్సన్. సంజీవరెడ్డి. నసిరుద్దీన్. రఘునందన్. ప్రశాంత్. శ్రీనివాస్ యాదవ్. గణేష్ నాయక్. చిరంజీవి గౌడ్. ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు .

పోలీసు అధికారులతో న్యాయమూర్తుల సమావేశం

గద్వాల,మే25(నమస్తే ఉదయం): వచ్చే నెల 8న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయమూర్తి కె.కుష అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో నిర్వహించిన పోలీసు అధికారుల సమావేశంలో జిల్లా న్యాయమూర్తి మాట్లాడారు. రాజీ

కాదగిన క్రిమినల్ కేసులలో ఇరువర్గాల వారిని రాజీ కుదిర్చి ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని ఆయన పోలీసులను కోరారు. రాజీమార్గమే రాజమార్గమని, కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి డబ్బులు, సమయం వృధా కాకుండా రాజీ ద్వారా కేసులు పరిష్కంచేందుకు సహకరించాలన్నారు. ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించి తెలంగాణ రాష్ట్రంలోనే ప్రథమ స్థానం నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా న్యాయమూర్తి కుష కోరారు. ఈ సమావేశంలో అదనపు ప్రథమ శ్రేణి న్యాయ మూర్తి ఉదయ్ నాయక్, గద్వాల డిఎస్పీ సత్యనారాయణ, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ త్రిపాఠి, ఎపిపిలు సృజన, భవాని, సిఐ భీంకుమార్, ఆయా స్టేషన్ ల ఎస్ఐలు కానిస్టేబుల్స్, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

రంజిత్ రెడ్డి గెలుపు కోసం ప్రార్థనలు చేయండి : ఫసియుద్దీన్

శంషాబాద్, మే25 (నమస్తే ఉదయం):
చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి రెండవసారి విజయం సాధించే విధంగా ప్రజలందరూ ప్రార్థన చేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఫసియుద్దీన్ విజ్ఞప్తి చేశారు. గత ఐదు సంవత్సరాలుగా చేవెళ్ల పార్లమెంటు సభ్యుడిగా ఉన్న రంజిత్ రెడ్డి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. రెండవ సారి సెక్యులర్ పార్టీ అయినా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన భారీ మెజార్టీతో విజయం సాధించాలని నియోజకవర్గంలోని ప్రజలందరూ పిలుపునిచ్చారు. రంజిత్ రెడ్డి ఎప్పటికప్పుడు ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వారికి ఏ సమస్య ఉన్నా నేనున్నాను అంటూ అపన్న హస్తము అందించాడని అసియుద్దీన్ తెలిపారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన రంజిత్ రెడ్డి మరోసారి విజయం సాధిస్తే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధిస్తుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. ఆయన గెలుపు కోసం ప్రజలందరూ ప్రార్థించాలని కోరారు.

150 కోట్లతో ఆత్యాధునిక యంత్రాలతో విజయవర్ధిని ఆయిల్ మిల్

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

త్వరలో విజయ వర్ధిని ఆయిల్ మిల్ ప్రారంభోత్సవం

ఎర్రవల్లి,మే25(నమస్తే ఉదయం):
రైతుల చీరకాల వాంఛ అయినటువంటి విజయవర్ధిని ఆయిల్ మిల్ ను త్వరలోనే తిరిగి ప్రారంభిస్తామని రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి అన్నారు. శనివారం అలంపూర్ నియోజకవర్గం లోని ఎర్రవల్లి మండలలో బీచుపల్లి దగ్గర ఉన్న విజయవర్ధిని ఆయిల్ మిల్లును రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు సందర్శించారు.

ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష అయిన విజయవర్ధిని ఆయిల్ మిల్ లో ఉన్నా పురాతన సామాగ్రిని తొలగించి అత్యధిక అత్యాధునికమైన సాంకేతిక పరిజ్ఞానం కలిగినటువంటి యంత్రాలను 150 కోట్ల రూపాయలతో కొనుగోలు చేసేందుకు నిధులు సైతం మంజూరు చేయడం జరిగిందని డాక్టర్ చిన్నారెడ్డి అన్నారు.ఈ ఆయిల్ యొక్క సామర్థ్యము పదివేల ఎకరాలలో రైతులు పండించినటువంటి పంటను ఆయిల్ గా మార్చే సామర్థ్యం గలదిగా చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అయితే నడిగడ్డ ప్రాంతంలో దాదాపుగా 6000 ఎకరాలలో పంట విస్తీర్ణం చేయడం జరిగిందని, సమీప ప్రాంతాలైన నగర్ కర్నూల్, వనపర్తి తదితర ప్రాంతాల లో రైతుల పండించిన పామాయిల్ గెలల ను ఈ ఆయిల్ మిల్క్ తరలించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. నాటి మాజీ మంత్రి సమరసింహారెడ్డి ఆకాంక్ష మేరకు నడిగడ్డ ప్రాంతంలో ఆయిల్ మిల్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు రావడం నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయిల్ మిల్లు ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కు తుందని అన్నారు. కొన్ని అనివార్య కారణాలవల్ల ఆయిల్ మిల్లు మూతపడడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష మేరకు అతి త్వరలో పునర్ నిర్మాణం చేసి ఉపయోగములోకి కు తీసుకొస్తామని అన్నారు.

ఈ ఫామ్ ఆయిల్ పంటల దిగుబడి ద్వారా ఒక రైతు సంవత్సరానికి లక్షల రూపాయలలో దిగుబడి తీయచ్చు అన్నారు.ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి వెంట పెబ్బేరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బిచ్చారెడ్డి, శ్రీరంగాపూర్ మండలం జెడ్పిటిసి రాజేంద్రప్రసాద్.కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ వర్ధన్ రెడ్డి. తదితరులు ఉన్నారు.

బీచుపల్లి వద్ద గల విజయవర్ధిని ఆయిల్ నీళ్లు సందర్శించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి

విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కరించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 25(నమస్తే ఉదయం):
విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న రెగ్యులర్, ఆర్టిజన్స్ , పిస్ రేట్, సెక్యూరిటీ గార్డ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకులు కోరారు. శనివారం జిల్లా కేంద్రంలో డిఈ కార్యాలయంలో సబ్ ఇంజనీర్ మహేష్ కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ. వెంకట స్వామి, వివి నరసింహలు మాట్లాడుతూ... విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న రెగ్యులర్ ఆర్టిసన్, అన్ మెన్, పీస్ రేట్ , సెక్యూరిటీ గార్డ్ కార్మికుల సమస్యలపై యూనియన్ గా గత ఫిబ్రవరి 26న యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చామని కానీ ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదని ఇప్పటికైనా కార్మిక వర్గ సమస్యల పట్ల నిర్లక్ష్యం వీడి సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్ కార్మికులందరికీ విద్యా అర్హత ను బట్టి జేఎల్ఎం జేపిఏ జూనియర్ అసిస్టెంట్, ఆఫీసు సభార్డినేట్ , సబ్ ఇంజనీర్ తదితర రెగ్యులర్ పోస్టులకు కన్వర్షన్ ఇవ్వాలని, అన్ మ్యాన్ వ్యవస్థను రద్దు చేసి అట్టి కార్మికులను సంస్థలో విలీనం చేసుకుని రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. ఒకే సంస్థ ఒకే సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు, పీసీ రేట్ కార్మికులకు సంబంధించి వారి యొక్క సేవలను గుర్తించి సంస్థలో విలీనం చేసుకుని ఆర్టీ సన్స్ గా గుర్తించాలని, అంతలోపు కనీస వేతనం జీవో అమలు చేసి కనీస వేతనాలు ఈఎస్ఐ పిఎఫ్ మరియు మెడికల్ క్రెడిట్ కార్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించి విద్యుత్ సంస్థలో ఉద్యోగులకు ఈపిఎఫ్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని 1/07/2023 డి ఎ ఏరియార్స్ మరియు 1/01/2024 డి ఏ వెంటనే విడుదల చేయాలని, కారుణ్య నియామకాల్లో పాత నిబంధనల ప్రకారం విద్యా అర్హత కు తగ్గ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. 2022 పి ఆర్ సి నీ పునర్ సమీక్షించాలని, ఉద్యోగులందరికీ ఆర్టీసీ తరహాలో కోటి రూపాయల టర్మ్ ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కార్మికుల సమస్యలను కాలయాపన చేయకుండా, సకాలంలో పరిష్కరించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

రైతులకు సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్ బి.ఎస్ సంతోష్

రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలి

- జిల్లా కలెక్టర్ బి ఎస్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 25(నమస్తే ఉదయం):
రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి తమ పొలంలో నాటినప్పుడే మంచి పంట దిగుబడులు వస్తాయని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. శనివారం గద్వాల మండలం చెనుగోనుపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన ఆధీకృత డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. విడిగా ఉన్న సంచుల్లోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, సంబంధిత కంపెనీ లేబుల్ ఉన్న ప్యాకెట్లను కొనాలని తెలిపారు. కొనుగోలు చేసిన విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకుంటే ఒకవేళ నకిలీ విత్తనాల కారణంగా దిగుబడి రానప్పుడు సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి గురించి రైతులు, ఇతర పౌరులు ఎవరైనా సరే సమాచారం ఇస్తే వ్యవసాయ శాఖ, టాస్క్ ఫోర్స్ యంత్రాంగం సహాయంతో వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నకిలీ విత్తనాలు నాటితే పంట కోసం నాలుగైదు నెలలు పొలంలో కష్టపడి ప్రయోజనం ఉండదన్నారు. అందుకే ముందు జాగ్రత్తగా విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వ్యవసాయ అధికారులు ఇలాంటి అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారని, సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అవగాహన కార్యక్రమానికి వచ్చిన రైతులందరూ తమ గ్రామంలోని మిగతా రైతులకు కూడా ఇక్కడ తెలియజేసిన అంశాలు చెప్పి అందరూ మంచి పంటలు సాగు చేసుకునేలా సహకరించాలని కోరారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో రైతులకు విత్తనాల కొనుగోలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, ఏ డి ఓ సంగీతలక్ష్మి, ఏవో ప్రతాప్ కుమార్, ఏఈఓ లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కౌన్ బనేగా కరోడ్ పతి అర్హత ప్రోగ్రాంకి ఎన్నికైన నడిగడ్డ వాసి

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 25(నమస్తే ఉదయం):
బాలీవుడ్ దిగ్గజ నటుడు అమితాబ్ బచ్చన్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న కౌన్ బనేగా కరోడ్‌పతి ప్రోగ్రామ్ షో పాల్గొనేందుకు నిర్వహించు అర్హత ప్రోగ్రామ్ కు జోగులాంబ గద్వాల వాసి ఆటో మక్బూల్ సెలెక్ట్ అయ్యారు. గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన ఆటో మక్బూల్ వృతిరీత్యా ఆటో డ్రైవర్. డ్రైవర్ గా ఉంటూ కుటుంబాని పోషించుకుంటూ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పరితపించి రాష్ట్ర సాధనలో పాల్గొన్న ఉద్యమకారుడు. అంతే కాకుండా గద్వాల జిల్లా సాధనకై జిల్లా ఉద్యమంలో ప్రాణాలకు తెగించి సెల్ టవర్ ఎక్కి జిల్లా సాధనలో తన వంతు పాత్ర పోషించారు. జిల్లా ఉద్యమంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకొని అందరి అభిమానాలు పొందాడు. ఆటో డ్రైవర్ గా తన కుటుంబ ఒడిదుడుకులను ఎదుర్కొంటూ దేశంలోని కోట్లాదిమంది పాల్గొనే కౌన్ బనేగా కరోడ్పతి ప్రోగ్రాంలో స్థానం సంపాదించుటకు ఎన్నో సంవత్సరాలుగా ప్రయత్నించాడు. కే బి సి ప్రోగ్రాంలో హాట్ సీట్ లో స్థానం సాధించడమే లక్ష్యంగా పరితపించి, తన కలను సాకారం చేసుకోవడానికి ఈనెల 26న బాంబే కాండివెలి వెస్ట్ పవార్ పబ్లిక్ స్కూల్ లో జీకే గ్రౌండ్ ఎడిషన్ లో నిర్వహించు ఎల్జిబిల్ షోలు పాల్గొనున్నారు. ఈ సందర్భంగా తన మేధాసంపత్తితో కే బి సి షోకు అర్హత పొంది, కే బి సి కాంటెస్టో కూడ విజయం సాధించాలని నడిగడ్డ ప్రజలు ఆకాంక్షించారు.

దేవీ సంగీత్ ఘర్ పేరుతో నేటికి కొనసాగుతున్న సంగీత వాయిద్యాల దుకాణం

స్వాతంత్ర్యం వచ్చిన తొలి దినాలలో కోఠి జాంబాగ్ రోడ్డులో ఏర్పాటు చేసిన సంగీత్ ఘర్

సంగీతం మనసును ఆహ్లాద పరుస్తుంది....

సంగీతం మానసిక ప్రశాంతతనిస్తుంది....

దుఃఖ సమయంలో ఉన్నప్పుడు సంగీతం నెమ్మదినిస్తుంది....

సంతోషంలో ఉన్న సమయంలో రెట్టింపు ఉత్సాహాన్ని కలగజేస్తుంది.

సంగీతానికి అంతటి గొప్ప శక్తి ఉంది.

ఆ శక్తే ఓ కళాకారుని ఉత్తేజపరిచి తాను నేర్చుకున్న కళను పదిమందికి నేర్పడంతో పాటు ఆ కళలను కొనసాగించేలా ఉండడానికి స్వాతంత్రం వచ్చిన తొలి దినాల్లోనే నగరంలో ఓ సంగీత నిలయాన్ని ఏర్పాటు చేసేలా స్ఫూర్తినిచ్చింది.

సంగీత కళల ప్రోత్సాహానికే
దేవీ సంగీత్ ఘర్ కృషి

తాము నేర్చుకున్న కళలను పది మందికి అందించాలనే భన్వర్ లాల్ వంశస్థుల కృషి

నేటికి కోఠి జాంబాగ్ రోడ్డులో దుకాణం

కోఠి, మే25(నమస్తే ఉదయం) : నగరంలోని కోఠి జాంబాగ్ కు చెందిన బన్వరీ లాల్ నిజాం కాలంలో తబలా వాయించడంలో ప్రావీణ్యులు. నిజాం కాలంలో హిందు సాంప్రదాయాలను ప్రాధాన్యత ఇవ్వకూడదనే నిబంధన ఉండటంతో భన్వరీ లాల్ ఎలాంటి పేరు ప్రతిష్టలు లేకుండా తన నైపుణ్యాన్ని కొనసాగిస్తూ వచ్చారు. బన్వరీ లాల్ కుమారులు యాదగిరి, జ్ఞానేశ్వర్ , నర్సింగ్ రావులు కూడా తబలా వాయించడంలో నిష్ణాతులు. స్వాతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రానికి 1948 సెప్టెంబర్ 17వ తేదీన తర్వాత జరిగిన మొదటి దీపావళి ఉత్సవాలలో సంగీత కార్యక్రమాలు ప్రజలు పెద్ద ఎత్తున చేసుకోవడం మొదలుపెట్టారు. అప్పటి నుంచి కోఠి జాంబాగ్ ప్రాంతంలో భన్వరీ లాల్ సంగీత్ ఘర్ పేరుతో వివిధ రకాల వాయిద్యాలను విక్రయించడానికి ఓ దుకాణం ఏర్పాటు చేశారు. తాను నేర్చుకున్న కళలను కుమారులకు నేర్పించడం తో పాటు రాబోవు తరాలకు కూడా అందించాలన్నదే ఆయన బలమైన కోరిక. భన్వరీ లాల్ ఏర్పాటు చేసిన ఆ దుకాణాన్ని ఆయన కుమారులు యాదగిరి, జ్ఞానేశ్వర్, నర్సింగ్ రావు లు కొనసాగిస్తూ వచ్చారు.

నేడు భన్వరీ లాల్ మనుమడు సునీల్ సైతం....

భన్వరీ లాల్ మనుమడు సునీల్ సైతం జాంబాగ్ లోని దుకాణానికి దేవీ సంగీత్ ఘర్ పేరుతో కొనసాగిస్తున్నారు. బన్వారిలాల్ మనవడైన సునీల్ క్లాసికల్ మ్యూజిక్ వాయిద్యాలు దుకాణం నిర్వహిస్తుండగా, ఆయన ముని మనుమడు కౌశిక్ నేటికి కూడా తబలా వాయించడంలో మంచి ప్రావీణ్యం కొనసాగిస్తున్నారు.

దేవీ సంగీత్ ఘర్ నిర్వాహకులు సునీల్

ఎమ్మెల్సీ ఉపఎన్నికపై
సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

- సీపీఐ, సీపీఎం, జనసమితి పార్టీల మద్దతు
- తీన్మార్ మల్లన్న గెలుపునకు కృషి చేయాలని పిలుపు

హైదరాబాద్, మే 25:(నమస్తే ఉదయం): నల్లగొండ-వరంగల్-ఖమ్మం ఎమ్మెల్సీ ఉపఎన్నికపై ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. సీపీఐ, సీపీఎం, జనసమితి పార్టీలు పూర్తిగా కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచాయి. ఆ పార్టీల ప్రతినిధులు సమావేశంలో పాల్గొని ఎమ్మెల్సీ ఎన్నికపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివ రావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం బతకా లంటే తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలవాలని సీపీఐ నాయకులకు పిలుపునిచ్చారు. పొత్తులో భాగంగా సీపీఐగా కాంగ్రెస్‌కు పూర్తి మద్దతు ప్రకటిస్తుందన్నారు. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండ రాం మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచాం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మా మద్దతు కాంగ్రెస్‌కు ఉంటుం దని ఇప్పటికే స్పష్టం చేశాం. మార్పు కోసం అందరం కలిసి కాంగ్రెస్‌ను గెలిపిం చాలని, కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని జన సమితి కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

సీపీఎం నాయకుడు ఎస్.వీరయ్య మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీపీఎం కూడా కాంగ్రెస్‌కు మద్దతు పలు కుతుందన్నారు. ప్రస్తుత సామాజిక, రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకు ని ఓటు వేయాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు.

నేడు గగన్ పహాడ్‌లో విద్యుత్తు లేని ప్రాంతాలు

రాజేంద్రనగర్, మే 25((నమస్తే ఉదయం): గగన్ పహాడ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో విద్యుత్ తీగల కు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడానికి ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ జుబేరుద్దీన్ తెలిపారు.

ఈ సబ్స్టేషన్ పరిధిలోని శాతం రాయి, మీనాక్షి పేపర్ మిల్, మీనాక్షి పరిశ్రమ పరిసర ప్రాంతాలు, శాతం రాయి విద్యుత్ ఫీడర్ పరిధిలో సాతంరాయి పారిశ్రామిక వాడ, జై భవాని విద్యుత్ ఫీడర్ పరిధిలో జై భవాని పారిశ్రామిక ప్రాంతం, అన్నపూర్ణ మిల్, లియో లామినేట్స్ ప్రాంతాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు, గగన్ పహాడ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో జల్పల్లి పారిశ్రామిక ప్రాంతం గగన్ పహాడ్ పారిశ్రామిక ప్రాంతం డ్రీమ్ అవెన్యూ డ్రీమ్ మోనార్క్ గోల్డ్ డ్రాప్ విద్యుత్ ఫిల్టర్ పరిధిలో లోహియా లేన్, చర్చి లైన్, వెంకటేశ్వర కాలనీ, గోల్డ్ డ్రాప్ లేని, మీనా కెమికల్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మీనా కెమికల్ పరిశ్రమ ప్రాంతం ,సెలబ్రేషన్ ఫంక్షన్, ప్రాంతాలలో మధ్యాహ్నం ఒకటిన్నర నుండి మూడు గంటల వరకు, మెట్రో మాల్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని గగన్ పహాడ్ విలేజ్, మెట్రో మాల్ ప్రాంతం, ఆంధ్ర లిక్కర్, గోశాల, గ్గన్ పహాడ్ పారిశ్రామిక ప్రాంతం, కరాచీ బేకరీ, పిలికాన్ రబ్బర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నము 3:30 నుండి సాయంత్రం ఐదు వరకు,గంగోత్రి లీడర్ పరిధిలో ఉదయం11 నుండి 12:30 వరకు, రవి ఫుడ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 15:30 నుండి 17:00 వరకువిద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు అంతరాయానికి సహకరించాలని కోరారు.

కాటేదాన్‌లో...

కాటేదాన్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో ఆదివారం చెట్ల కొమ్మలను తొలగించడానికి ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కాటేదాన్ పారిశ్రామిక వాడ సాయిబాబా నగర్ మధ్యాహ్నం రెండు నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కాటేదాన్ పారిశ్రామిక వాడ నేతాజీ నగర్ శ్రీరాంనగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

అర్ధరాత్రి దాటాక హైకోర్టు విధులు

- 350కి పైగా కేసుల విచారణ
- ముగ్గురు న్యాయమూర్తుల రికార్డ్

హైదరాబాద్, (నమస్తే ఉదయం): వేసవి సెలవుల సందర్భంగా తెలంగాణ హైకోర్టు గురువారం అర్ధరాత్రి దాటాక కూడా పనిచేసి చరిత్ర సృష్టించింది. సెలవుల కారణంగా ఫైలింగ్‌తో పాటు లంచ్ మోషన్ పిటిషన్‌ల సంఖ్య ఎక్కువగా ఉండటంతో వాటన్నింటిపై విచారించడానికి అర్ధరాత్రి దాటింది. జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి అర్ధరాత్రి సుమారు ఒంటిగంట వరకు బెంచ్‌పై కేసులు విచారిస్తూనే ఉన్నారు. అంతకుముందు జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి, జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. డివిజన్ బెంచ్, సింగిల్‌గా జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి సుమారు 200కు పైగా కేసుల విచారణ చేపట్టారు. జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి బెంచ్‌లోనే అర్ధరాత్రి ఒంటిగంట దాకా కేసుల విచారణ జరిగింది. జస్టిస్ లక్ష్మీనారా యణ, జస్టిస్ అనిల్‌కుమార్‌లు రాత్రి 11 గంటల దాకా కోర్టులోనే విధులు నిర్వహించారు. ముగ్గురు న్యాయమూర్తులు 350కి పైగా కేసుల విచారణ చేపట్టగా అందులో 60 నుంచి 70 దాకా పరిష్కా రమయ్యాయి. గురువారం విచారించిన కేసుల్లో జారీచేసిన ఉత్తర్వులన్నింటిపై న్యాయమూర్తులు శుక్రవారం సంతకాలు చేశారు.

విత్తన కొనుగోలులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

- ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, మే నమస్తే ఉదయం): రైతులు కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి సూచనలు చేశారు.రైతులు నాణ్యమైన విత్తనాలుబి కొనుగోలు చేసి తమ పొలంలో నాటినప్పుడే మంచి పంట దిగుబడులు వస్తాయని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై లిఎమ్మెల్సీ లిమాట్లాడుతూ... వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన ఆధీకృత డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. విడిగా ఉన్న సంచుల్లోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, సంబంధిత కంపెనీ కొనుగోలు చేసిన విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకుంటే ఒకవేళ నకిలీ విత్తనాల కారణంగా దిగుబడి రానప్పుడు సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. రైతన్న లకి వివరించారు నకిలీ విత్తనాలు అమ్మే వారి గురించి రైతులు, ఇతర పౌరులు ఎవరైనా సరే సమాచారం ఇస్తే వ్యవసాయ శాఖ , టాస్క్ ఫోర్స్ యంత్రాంగం సహాయంతో వారిపై చర్యలు తీసుకోవచ్చని రైతన్నలకు తెలియజేశారు.

నకిలీ విత్తనాలు నాటితే పంట కోసం రైతన్నలకు రైతులందరూ తమ గ్రామంలోని మిగతా రైతులకు కూడా ఇక్కడ తెలియజేసిన అంశాలు చెప్పి అందరూ మంచి పంటలు సాగు చేసుకునేలా ఒకరికి ఒకరు సహకరించాలని కోరారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో రైతులకు విత్తనాల కొనుగోలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలియజేశారు

కేంద్ర మంత్రి అనురాగ్‌తో కలిసి హిమాచల్ ప్రదేశ్‌లో ప్రచారం చేస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

హిమాచల్ ప్రదేశ్‌లో బిజెపికి
ప్రజలు భారీ మెజారిటీ

- బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

రాజేంద్రనగర్, మే 25(నమస్తే ఉదయం): బిజెపి మక్తల్ అసెంబ్లీ ప్రబారి బొక్క బాల్ రెడ్డి హిమాచల్ ప్రదేశ్ లోని నాదన్ జిల్లా పూర్ లో కేంద్ర అనురాగ్ సింగ్ ఠాకూర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా అనురాగ్ సింగ్ ఠాకూర్ అమీర్పూర్ లో బాగా అభివృద్ధి చేశారని విద్య వైద్యం, రోడ్లు తాగునీరు కోసం నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.

అభివృద్ధిని చూసి బిజెపికి ఓటు వేయటానికి ఇక ప్రజలు మొగ్గు చూపుతున్నారు . నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు, సబ్సిడీలు ప్రతి పౌరునికి అందే విధంగా అనురాగ్ సింగ్ ఠాకూర్ కేంద్ర మంత్రి ఏర్పాటు చేశారు. ఈ ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే ఉత్తరాఖండ్ వినోద్ కాందారి, బిజెపి నాయకులు బద్దం మహిపాల్ రెడ్డి, రంజిత్, విష్ణు, నాదాన్ జిల్లా అధ్యక్షులు, సర్పంచులు పాల్గొన్నారు.

దొంగల ముఠా నాయకుడు రేవంత్

- కాంగ్రెస్ అభ్యర్థులుగా వారికే టికెట్లు
- 420 హామీలతో ఓటర్లను మభ్యపెట్టారు
- ఓటుతో ఆయనకు పట్టభద్రులు బుద్ధిచెప్పాలి
- తీన్మార్ మల్లన్న ఒక బ్లాక్‌మెయిలర్
- విద్యావంతుడు రాకేష్‌రెడ్డిని చట్టసభలకు పంపండి
- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

హైదరాబాద్, (నమస్తే ఉదయం): మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ శనివారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డిపై ఫైర్ అయ్యారు. 420 హామీలతో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లను మభ్య పెట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేసీఆర్‌ను తిట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారే తప్ప ఈ ఐదు నెలల్లో రేవంత్ చేసిందేమి లేదు. ఓటుకు నోటు దొంగ రేవంత్ ..దొంగల ముఠా నాయకుడని, అందుకే కాంగ్రెస్ అభ్యర్థు లుగా దొంగలనే ఖరారు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. పట్టభద్రులు ఈ విష యాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సీఎంగా బాధ్యతలు చేపట్టగానే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి... కేసీఆర్ హయాంలో నోటిఫికేషన్లు ఇచ్చిన ఉద్యోగాలను ఇవ్వడం తప్ప రేవంత్ చేసిందేమి లేదన్నారు. కేసీఆర్ హయాంలో లక్షా 48 వేల ఉద్యోగాలు ఇచ్చాం..మరో 50 వేల ఉద్యోగాల భర్తీ వివిధ దశల్లో ఉంది..2004-14 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది 20 వేల ఉద్యోగాలు మాత్రమేనని తెలిపారు.

తీన్మార్ మల్లన్న బ్లాక్‌మెయిలర్

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగులు వాస్తవాలు గ్రహించి ఓటు వేయా లని సూచించారు. రైతులు, మహిళలు,

నిరుద్యోగులు ఇలా అందరినీ కాంగ్రెస్ మోసం చేసిందని, ఎమ్మెల్సీ ఉపఎన్నికలో రేవంత్ దొంగ మాటలకు ఓట్లతో పట్టభద్రులు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. తమ అభ్యర్థి రాకేష్ రెడ్డి బిట్స్ పిలానీలో చదువుకున్న విద్యావంతుడు.. తీన్మార్ మల్లన్న ఎక్కడ చదువుకున్నాడో తెలియదు..ఆయనకు బ్లాక్ మెయిలింగ్ తప్ప ఏదీ రాదు..శాసన మండలికి మల్లన్న పోతే ఆయన బ్లాక్ మెయిలింగ్‌ను ఆమోదించినట్టు అవుతుందని తెలిపారు. ప్రశ్నించే వారిని ఇష్ట మొచ్చినట్టు తిట్టడమే తీన్మార్ మల్లన్న పని. విద్యావంతుడు రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సోనియాను రేవంత్ బలి దేవత అన్నారు. మరి బలి దేవతను తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ఎందుకు పిలుస్తున్నారో చెప్పాలని హితవుపలికారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకు డు ధర్మేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్, సంగెం ఉపేందర్, బాలెం అవినాష్ పాల్గొన్నారు.

Printed and Published M. DAMODAR REDDY on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, HNO:6-2-4/1,Shivaram pally ,Rajendranager, Ranga Reddy Dist, Telangana State -500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally, NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.VANITHA REDDY. "RNI. Title- Code: TEL TEL 12232**. Cell: 89779 39135.